RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 25 జూలై 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 323 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## లద్ధాఖ్, కశ్మీర్‌లో చైనా అక్రమ ప్రాజెక్టులపై భారత్ సీరియస్

- పాక్ సింధు జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- జమ్ముకశ్మీర్, లద్ధాఖ్‌లో చైనా ఆక్రమణలపై భారత్ ఆగ్రహం
- సరిహద్దుల్లో శాంతితోనే ద్వైపాక్షిక సంబంధాలు బలపడుతాయని ప్రకటన
- సింధు జలాల ఒప్పందం అమలుపైనా కీలక వ్యాఖ్యలు



## లీక్‌లకు చెక్ పెట్టే బిల్లుకు
# కేంద్ర కేబినెట్ ఆమోదం

- జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!
- కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లపై చర్చ
- 2024 ప్రవేశ పరీక్షల అక్రమ పద్ధతుల నివారణ చట్టంలో కీలక సవరణలకు సిద్ధం
- దోషులకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించే అవకాశాలు

## రోడ్డు భద్రతకు
# ప్రత్యేక బ్యూరో

- ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షించేలా సంస్థాగత నిర్మాణం
- రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధికరణపై సమీక్ష
- స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే ఈ బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని సూచించారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ఈ అంశంపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల ఏర్పాటుపై ఈ సందర్భంగా అధికారులకు - మిగతా3లో




## యువత పోరాటాన్ని మలినం చేయొద్దు

- ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు
- ఇందిరాపార్కు వద్ద బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం
- ఢిల్లీ ఘటనలకు వ్యతిరేకంగా విద్యార్థులకు సంఘీభావంగా నిరసన
- విద్యార్థులకు సంఘీభావం తెలిపిన కేటీఆర్
- పీఎం మోదీకి భయపడి సీఎం రేవంత్ కొట్లాడటం లేదు

హైదరాబాద్

మోదీపై పోరాడుతుంటే ఇక్కడ చోటా భాయ్‌కు ఎందుకు కోపమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారని వివరించారు. ఢిల్లీ జంతర్? మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారని అన్న ఆయన, విద్యార్థుల పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై లాఠీఛార్జ్‌కు నిరసనగా వారి - మిగతా3లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో?

- స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు!
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం
- నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ
- నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం

## తెలంగాణపై ఎల్‌నినో పడగ



- 11,151 గ్రామాల్లో వర్షాల మాటే లేదు!
- 23 జిల్లాల్లో ఇంకా వర్షాభావమే
- 53 రోజుల వానాకాల సీజన్‌లో వర్షాలు కురిసింది 27 రోజులే
- ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 12,760 రెవెన్యూ గ్రామాలు ఉండగా, కేవలం 1,609 గ్రామాల్లో మాత్రమే వ్యవసాయ పనులు కొనసాగుతున్నాయి. ఏకంగా 11,151 గ్రామాల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఎల్?నినో ప్రభావంతో ఈ గ్రామాల్లో వర్షాల మాటే లేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,320 గ్రామాల్లో ఒక మోస్తరు, 7959 గ్రామాల్లో తీవ్రంగా, 892 గ్రామాల్లో అత్యంత తీవ్ర లోటు ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుత వానాకాలం సీజన్?లో గురువారం వరకు 23 జిల్లాల్లో ఇంకా వర్షాభావమే ఉంది. మిగిలిన పది జిల్లాల్లోనూ సాధారణ వర్షపాతమే - మిగతా3లో



## విద్యార్థులను హెచ్చరించే ధైర్యమా?

- యూనివర్సిటీలపై రాహుల్ ఫైర్
- విద్యార్థులను హెచ్చరించడానికి విశ్వవిద్యాలయాలకు ఎంత ధైర్యమని రాహుల్ ప్రశ్న
- ఇది ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నమని వెల్లడి

## దూరంగా నిర్మిస్తే
# నిరుపయోగమే!



- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లను నివాస ప్రాంతాల్లోనే నిర్మించాలి
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఓఆర్ఆర్ లోపల నిరుయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి
- పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం

హైదరాబాద్

క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలోని నివాస ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని చెప్పారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకుని ఆ శాఖలకు వేరే చోట భూ కేటాయింపులు చేయాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్థలాలు గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే - మిగతా3లో

## జంతర్ మంతర్‌లో అంటువ్యాధుల ముప్పు

- జులై 20 నిరసనకారులను గుర్తించే వేటలో పోలీసులు
- రంగంలోకి అదనపు బలగాలు
- హింసాకాండ ముందస్తు ప్రణాళికతో జరిగిందా, ఆకస్మికంగా చెలరేగిందా అని నిర్ధారించడానికి పోలీసు ప్రయత్నాలు
- అనుమానితుల కదలికలను గుర్తించేందుకు సన్నాహాలు
- రంగంలోకి అదనపు బలగాలు




# శ్రీ వృద్ధి ఎన్ క్లేవల్ యు జి డి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.

**మహాన్ న్యూస్ జూలై 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** గాజులరామారం పరిధిలోని శ్రీ వృద్ధి ఎన్ క్లేవులో 19 లక్షల 50వేల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రివర్యులు శ్రీధర్ బాబు గార్ల కృషితో ఈ పనులకు నిధులు మంజూరైనవి అని తెలిపారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వము నిరంతరము సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు నిధులు మంజూరుకు కృషిచేసిన మాజీ శాసన సభ్యులైన శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కు అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో కాలనీవాసులు అందరూ పాల్గొని ఏ న్యూ న రేషన్ దరఖాస్తులో తమ యొక్క వివరాలను తెలిపి ఓటు హక్కును పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ మరియు బుచ్చిరెడ్డి ఇంద్రసేనారెడ్డి ఆంజనేయులు శ్రీ వృద్ధి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వల్లపు వేణు కుమార్ సత్యనారాయణ భాస్కర్ రెడ్డి ప్రవీణ్ సీతారాం రాజు పిచ్చయ్య వేణుగోపాల్ రెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గోవింద్ భాయ్ శ్రోఫ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు గోవిందాస్ మన్నాలాల్ శ్రాఫ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరు 1911 నుండి 2002 వరకు 1948 నాటి హైదరాబాద్ పోరాటంలో హైదరాబాద్ నిజాం కు వ్యతిరేకంగా మరో చోట ప్రాంత ప్రజలకు నాయకత్వం వహించిన భారత స్వాతంత్ర సమరయోధుడు ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న మరాఠోర ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రం నుండి విముక్తి పొందింది పుట్టింది 24 జులై 1911 బీజాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం భారతదేశ మరణము 21 నవంబర్ 2002 వయస్సు 91 సంవత్సరంలో మరణ స్థలము ఔరంగాబాద్ మహారాష్ట్ర భారతదేశం ప్రసిద్ధి చెందింది నిజాం పాలన నుండి మరాఠ్వాడ విముక్తి సాహిత్యం మరియు విద్యా రంగంలో కృషి అవార్డులు పద్మవిభూషణ్ 1992లో స్రాప్ సరస్వతి భువన్ ఎడ్యుకేషన్ సొసైటీ కి దీర్ఘకాలం పని చేసిన కార్యదర్శిగా మరియు అధ్యక్షుడిగా పనిచేశారు సాహిత్యం మరియు విద్యా రంగం ఆయన చేసిన కృషికి గాను 1992లో భారత దేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషన్ను ఆయనకు ప్రధానం చేశారు తర్వాత 1966లో బ్రాడ్ గేజ్ రైలు మార్గాల కోసం ఒత్తడి చేయడానికి శ్రాఫ్ పిలుపుకు ప్రజలు స్పందించి నిరాహార దీక్షలు మూర్ఛాలు రైలు రోకోలు బందులు మరియు ఇతర రకాల నిరసనలలో పాల్గొన్నారు సూచనలు కూరన్నే ఎస్బిఐ 26 నవంబర్ 2003 మరియు 1938 నుండి 1948 వరకు హైదరాబాద్ స్వాతంత్ర పోరాటంలో శ్రీ గోవింద్ భాయ్ షాప్ సహకారం తీసి సు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరట్వాడ విశ్వవిద్యాలయం 14 జనవరి 2022 రోజున తిరిగి పొందబడింది గోవింద్ భాయ్ శ్రాఫ్ చిత్రపటాన్ని కుదించాలన్న చర్య వివాదాన్ని రేకెత్తించింది టైమ్స్ ఆఫ్ ఇండియా 23 ఆగస్టు 2019 మరియు 14 జనవరి 2022 రోజున తిరిగి పొందబడింది పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు నో ఇండియా భారత దేశ జాతీయ పోర్టల్ ఇండియా గవర్నమెంట్ ఇన్ , 4 మార్చ్ 2016 న అసలు నుండి మారాటువాడ చగు చేయడానికి సిద్ధంగా ఉంది డిఎన్ఎ భారతదేశం 22 జూన్ 2013 న తిరిగి పొందబడింది మొరాట్వాడ హైదరాబాద్ విమోచన వారోత్సవాలను జరుపుకొనుంది రెడిఫ్ ఇన్ 22 జూన్ 2013 న సేకరించబడింది 1938 నుండి 1948 వరకు హైదరాబాద్ స్వాతంత్ర పోరాటంలో శ్రీ గోవింద్ భాయ్ సహకారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠవాడ విశ్వవిద్యాలయం 14 జనవరి 20 20 ఈరోజు గోవింద్ భాయ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

## కాంగ్రెస్ నాయకులు శ్రీ కొలను హనుమంత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన క్రైస్తవ సంఘం నాయకులు.

**మహాన్ న్యూస్ జూలై 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా క్రైస్తవ స్మృతి వనాల అభివృద్ధి, సుందరీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో సుమారు 126 లక్షల 75 వేల రూపాయల పరిపాలన అనుమతులు మంజూరు చేయడంతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన క్రైస్తవ సంఘ ప్రతినిధులు సంఘం పెద్దలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కోలన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు అవసరాలకు అనుగుణంగా స్మృతి వనాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపురం అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, గోడి శేఖర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్, ప్రెసిడెంట్ కలోజా రవికుమార్ గౌడ్ కోఆర్డినేటర్. వివిధ డివిజనుల ప్రెసిడెంట్స్ సెక్రటరీస్ పాస్టర్స్ క్రిస్టియన్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ ఆర్థర్ కాటన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు సర్ ఆర్థర్ కాటన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్ణాటక మనోహర్ మహేశ్వరం కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకునే జర్నల్ సర్ ఆర్థర్ కాటన్ 1803 మే 15 దినమున జన్మించినాడు మరణం 24 జూలై 1899 రోజున మరణించినాడు బ్రిటిష్ సైనాధికారిగా నీటిపారుదల ఇంజనీరింగ్ కాటన్ బ్రిటిష్ భారత ప్రజాస్వామ్యంలో నీటిపారుదల నావికాయ యోగ్యమైన కాలువలు కట్టించడానికి ధార పోశాడు ఆంధ్రప్రదేశ్ లో ధవలేశ్వరం ఆయకట్టు నిర్మించి ఎన్నో లక్షల ఎకరాలకు గోదావరి జిల్లాలో అందేలా చేసి చిరస్మరణీయులైనడు 1819లో మద్రాస్ ఇంజనీర్ల జలంలో చేరి మొదటి బర్మా యుద్ధంలో పాల్గొన్నారు 1861 లో కాటన్ సార్ బిరుదు ఆంకితుడైనాడు జననము 1803 మరణము 24 జూలై 1899 వయసు 96 సంవత్సరంలో డార్కింగ్ సర్రి యునైటెడ్ కింగ్డమ్ పేరు పడ్డది కాటన్ దొర పిల్లలు హెంద్రీ కాల్వేలి కాటన్ జీవితం ఆర్థర్ కాటన్ 15 మే 1803 రోజున హెన్రీ కాలువని కాటన్ దంపతులకు పదవ కుమారునిగా జన్మించినాడు వివిధ వృత్తులను స్థిరపడి జీవితం కొనసాగించిన 11 మంది సోదరులలో కాటన్ ఒకడు 15 సంవత్సరాల వయసులో కాటన్ 1818 లో చేరి అడ్జస్ట్ కాంబో వద్ద ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క ఆర్డినరీ ఇంజనీరింగ్ సర్వీసులో శిక్షణ పొందారు 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్గా నియమిత్రుడు అయ్యాడు సర్ అర్చన కాటన్ 18 ఏళ్ల వయసులో భారతదేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాసులో ఉద్యోగార్థం చేరాడు అప్పటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఈయనను దక్షిణ ప్రాంతానికి చెరువుల శాఖకు ఇంజనీర్గా నియమించింది భారతదేశంలో జలవనులను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి పలు ప్రాజెక్టులకు రూపకల్పన చేసి నిర్మించారు 24 జులై 1899 రోజున ఆర్చర్ కాటన్ చనిపోయాడు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటి కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షులు బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్ణాటక మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి

సర్ ఆర్థర్ కాటన్



GENERAL SIR ARTHUR T. COTTON, K.C.S.I., LATE MADRAS ENGINEERS.

సర్ ఆర్థర్ కాటన్

## గాజులరామారం లో బస్తీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పర్యటించిన డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్.



**మహాన్ న్యూస్ జులై 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** గాజులరామారం డివిజన్ లోని గాజుల రామార0 విలేజిలో పలు బస్తీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యక్షంగా పర్యటించే పరిశీలించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు ప్రధానంగా అంతర్గత సిసి రోడ్లు లేమి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు అవసరం వంటి అంశాలను స్థానికులు శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.. . వెంటనే శ్రీనివాస్ గౌడ్ స్పందించి సంబంధిత అధికారులను సంఘటన స్థలానికి పిలిపించి సిసి రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలను చేపట్టేలా ఆదేశించారు అవసరమైన ప్రతిపాదనలను త్వరలోనే ఉన్నంత అధికారులకు పంపించి సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థతోపాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు పరిపాలన అనుమతులు పొందేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు... ఈ సందర్భమున శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు అలాగే గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ పాలనలో నియోజకవర్గంలో తగిన అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శిస్తూ అందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాం సాగర్, యశ్వంత రెడ్డి మల్లికార్జున లక్ష్మణ్ సు బాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి యాదగిరి రిషి కుమార్ విజయ్ స్థానిక నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం 'డ్రై డే' విధానం పాటించాలి....

కౌన్సిలర్ వనం రమేష్




**మహాన్ న్యూస్, దుబ్బాక,జులై 24:**దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేటలో శుక్రవారం సందర్భంగా ఈ రోజు 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్, 7 వ వార్డు కౌన్సిలర్ గోవింద శోభ రాణి విష్ణువర్ధన్ రెడ్డి లు వార్డులలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు 'డ్రై డే' విధానాన్ని పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించారూ. ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రతి వారం డ్రై డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మురుగు గుంతలను పూడ్చివేయడం, నీరు నిల్వ ఉండే కుంటలు, గుంతల్లో ఆయిల్ బాల్స్ లేదా కిరోసిన్ ఆయిల్ వేయడం వంటివి చేయాలన్నారు. కొబ్బరి బొండాలు, పాడైన టైర్లు, ఇతర వ్యర్థ వస్తువులను ఇంటి పరిసరాల్లో నిల్వ ఉంచకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వార్డుల ప్రజలందరూ దోమల కాటుకు గురికాకుండా ఉండేందుకు పొడవాటి చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాలన్నారు. జ్వరంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు.

## దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వైద్యరత్న నేషనల్ అవార్డు 2026



**అక్బర్ పేట /మహాన్ న్యూస్, జులై 24:**ందుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు ప్రతిష్టాత్మకమైన వైద్యరత్న నేషనల్ అవార్డు 2026 రావడంతో, అక్బర్ భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండా శంకర్, మాజీ సర్పంచ్ బేగంపేట ప్రతాప్, మాజీ ఎంపీటీసీ చంద్రసాగర్, పాతూరు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డునెంబర్ పాతూరి ప్రదీప్ రెడ్డి, ఉత్తం నరేష్, బోరెడ్డి బాలిరెడ్డి కలిసి సన్మానించారు.సూపరింటెండెంట్ వైద్య సేవల్లో చూపిన కృషిని వారు అభినందించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**చేవెళ్ల జూలై 23 మహాన్ న్యూస్** ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా,ఢిల్లీలో విద్యార్థులపై జరుగుతున్న మారణ హోమానికి వ్యతిరేకంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సమతా వెంకటరెడ్డి, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కన్వీనర్ వసంతం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతుంది. బిజెపి ప్రభుత్వ వ్యాయాంలో ఇప్పటివరకు 152 రెండు సార్లు పేపర్ లీకేజ్ తో రికార్డు నెలకొల్పారు 7.5 కోట్ల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది కేంద్ర ప్రభుత్వం.. పేపర్ లికేజ్ లకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచిస్తుంటే దోషులను కాపాడుకునేందుకు బీజేపీ నాయకులు రోడ్లపై ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు
దేశ చరిత్రలో లక్షన్నర కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల ప్రజల సొమ్ము నష్టపోయారు.. విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై కొచ్చి నిరసన వ్యక్తం చేస్తే వారిపై దాడి చేయడం బాధాకరం. ముఖ్యంగా మా ఈ మూడు డిమాండ్లు.
ఒకటి నష్టపోయిన విద్యార్థి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి.
రెండవది విద్యార్థులపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలి.
మూడవది ఈ యొక్క పేపర్ లీకేజీకి కారణమైన విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే రాజీనామా చేయాలి. పేపర్ లీకేజ్ కి సహకరించినటువంటి ద్రోహులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,,మాజీ మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, నర్సింలు, సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, రామచంద్రయ్య గౌడ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రామస్వామి, బుచ్చయ్య, నాయకులు పడాల ప్రభాకర్, రాములు సాయి రెడ్డి, రాజశేఖర్, రామ్ రెడ్డి, భూపాల్ గౌడ్, మాణిక్యం, కరికే మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,అబ్దుల్ గణి, జావేద్ తదితరులు పాల్గొన్నారు..

మహాన్ న్యూస్

# గుర్రం జాఘువ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు గుర్రం జాఘువ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గుర్రం జాఘువ గారి జననము 28 సెప్టెంబర్ 1895 రోజున జన్మించినాడు మరణము 24 జూలై 1971 రోజున మరణము ఒక తెలుగు కవి ఆయన తెలుగు సాహిత్య ప్రపంచంలో ఒక దిగ్గజం తన అపారమైన జ్ఞానంతో మరియు కుల వివక్ష కారణంగా తాను ఎదుర్కొన్న పోరాటం ద్వారా జాగవా తన కవిత్వాన్ని సార్వత్రిక దుకృతంతో రాశారు ఆయన కాలాతీతమైన కవితలు మరియు సాహిత్యం కారణంగా ఆయనను సహస్రాబ్ది కవి అని పిలుస్తారు పుట్టింది 28 సెప్టెంబర్ 1895 వినుకొండ గ్రామం గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశం మరణం 24 జులై 1971 వయస్సు 75 సంవత్సరములు మరణ స్థలము గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో వృత్తి కవి జీవిత భాగస్వామి మరియమ్మ సంతానం హేమలత లవణం జాషువా భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా వినుకొండలో తోలు పని వారి కుటుంబంలో వీరయ్య మరియు లింగమ్మ దంపతులకు జన్మించినాడు అతని తండ్రి యాదవ కులానికి తల్లి మాదిగ కులానికి చెందినవారు పేదరికం మరియు అతని తల్లిదండ్రులు కులాంతర వివాహం కారణంగా కొన్ని కులాలను అంటరానివిగా పరిగణించే సమాజంలో అతని బాల్యం కష్టంగా గడిచింది మరియు అతని సోదరుడి వారి తల్లితండ్రులు క్రైస్తవులుగా పెంచారు ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి జషువ తన జీవిత చరమాంకంలో తెలుగు మరియు సంస్కృత భాషలలో పండితుడిగా ఉభయ భాషా ప్రవీణ డిప్లమాను పొందాడు కెరీర్ అంటరానితనం దళిత హక్కులు మరియు వివక్షకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలు జాగవ రచనలన్నింటిలోనూ సాధారణ ఇతివృత్తాలుగా ఉన్నవి అతని సాహిత్య రచనలలో గబ్బిలం ఒక గబ్బిలం ఒక తిరుగుబాటుదారుడు మరియు కందిసీకుడు ఒక శరణార్థి వంటి కొన్ని ముఖ్యమైన జాగవా రచనల నుండి అనేక పద్యాలు ప్రసిద్ధి పౌరాణిక నాట్యకమైన హరిచంద్రలో పొందుపరచబడ్డాయి ముఖ్యంగా స్మశాన వాటిక మధ్యలో చిత్రీకరించిన ఒక సన్నివేశంలో ఆంధ్రప్రదేశ్ లోని దళిత సంఘాలు జషువను మొదటి ఆధునిక తెలుగు దళిత కవిగా పరిగణిస్తారు మరియు తెలుగు భారతీయ సాహిత్య చరిత్ర నుండి ఆయనను తొలగించడానికి చురుకుగా నిరసిస్తాడు 1995లో ఆంధ్రప్రదేశ్లోని దళిత సంఘాలు జషువ జన్మదిన శతాబ్ది ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించారు మరియు ఇటీవల ఆయన సాహిత్య కృషికి స్మరణను పునరుద్ధరించడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు విమర్శనాత్మక అధ్యయనాలు ఎండ్లూరి సుధాకర్ గుర్రం జాదవా సాహిత్యం పై పరిశోధన చేసి అతని దృక్పథం మరియు ప్రభావం పై ఒక పుస్తకాన్ని ప్రచురించారు వారసత్వం వివిధ భారతీయ నేపథ్యాలకు చెందిన కవులు తమ రచనలతో భారతీయ సాహిత్యాన్ని సుసంపన్నం చేసినందుకు గాను వారికి వార్షిక బహుమతిని పంపిణీ చేయడానికి జషువ ఫౌండేషన్ ద్వారా సాహిత్య పురస్కారం స్థాపించబడింది దీని వ్యవస్థాపకురాలు మరియు కార్యదర్శి అయినా హేమలత లవణం జాషువా కుమార్తె అస్సామీ కవి అయిన నీలమని ముఖాన్ 2002లో ఈ అవార్డును అందుకున్నారు తెలుగు అకాడమిక్ చెందిన పద్మ భూషణ్ డాక్టర్ గుర్రం జాషువా పరిశోధన కేంద్రం తెలుగు సాహిత్యానికి చేసిన సేవలకు గాను కవులకు రచయితలకు మూడు పరిష్కారాలను ప్రధానం చేస్తుంది అవి 60 లేదా అంతకంటే ఎక్కువ వయసు గల పురుష కవులకు జాషువా జీవిత సాఫల్య పురస్కారం 50 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల మహిళా కవులకు పురుష కవులకు జషువా జీవిత సాఫల్య పురస్కారం 50 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల మహిళ కవులకు జాషువా విశిష్ట మహిళ పురస్కారం మరియు దళిత సాహిత్యానికి దళిత సాహిత్యం సేవ చేసిన వారికి జాషువా సాహిత్య విశిష్ట పురస్కారం ఈ పురస్కారాలలో మొదటిది గుర్రం జాగవ 118 వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 28 2013 రోజున ప్రధానం చేయబడింది ప్రతి పురస్కారంతో పాటు రెండు లక్షల రూపాయల



చెల్లింపు కూడా ఉంటుంది దాశరథి రంగాచార్యకు జాగవ జీవిత సాఫల్య పురస్కారం పురస్కారం కోల్క పులి స్వరూప రానికీ జాగవ విశిష్ట మహిళ పురస్కారం మరియు కాలువ మల్లయ్యకు జాగవ సాహిత్య విశిష్ఠ పురస్కారం పురస్కారం లభించింది దామోదర్ రాజనర్సింహ ఉప ముఖ్యమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కాకి మాధవరావు మాజీ ప్రధాన కార్యదర్శి మరియు మేడసాని మోహన్ అందరూ వివిధ అవార్డు సంబంధించి కార్యక్రమాలకు ఆదిత్యం ఇచ్చారు లేదా పాల్గొన్నారు ఒక కార్యక్రమంలో కవి స్మారక పురస్కారాన్ని విడుదల చేశారు ఈరోజు గుర్రం జాగవ్వ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

## ఈరోజు జన్మదినము జరుపుకుంటున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ గారి తనయుడు కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు మీ కర్నాటి

ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు పోరాట యోధులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారి తనయుడు కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కల్వకుంట్ల తారక రామారావు జననము 24 జులై 1976 సాధారణంగా కేటీఆర్ అని పిలువబడే ఈయన ఒక భారతీయ రాజకీయ నాయకుడు మరియు తెలంగాణ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఈయన తెలంగాణ రాష్ట్రానికి పంచాయతీరాజ్ పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి పరిశ్రమలు మరియు సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖలకు మాజీ మంత్రిగా పనిచేశాడు ఈయన తెలంగాణ శాసనసభలు సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు మరియు భారత రాష్ట్ర సమితికి వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నాడు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రస్తుతం పదవిలో ఉన్నాడు 17 డిసెంబర్ 2018 రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమ శాఖ మంత్రి పదవి కాలం , 8 సెప్టెంబర్ 2019 నుండి , 6 డిసెంబర్ 20 23 వరకు తెలంగాణ ప్రభుత్వ పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పదవీకాలం, 7 ఫిబ్రవరి 2016 నుండి 12 డిసెంబర్ 2018 వరకు తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక శాఖ మంత్రి పదవి కాలం, 2 జూన్ 2014 నుండి 12 డిసెంబర్ 2018 వరకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రి పదవి కాలం, 2 జూన్ 2014 నుండి 12 డిసెంబర్ 2018 వరకు తెలంగాణ శాసనసభ సభ్యులు ప్రస్తుత పదవిలో ఉన్నాడు, 2 జూన్ 2014 నుండి పదవి బాధ్యతలు స్వీకరించాడు వ్యక్తిగత వివరాలు పుట్టింది కల్వకుంట్ల తారక రామారావు 24 జూలై 1976 వయస్సు 49 సంవత్సరంలో కరీంనగర్ ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో పార్టీ భారత రాష్ట్ర సమితి జీవిత భాగస్వామి శైలిమ సంతానం ఇద్దరు తల్లిదండ్రులు కె చంద్రశేఖర రావు తండ్రి కె శోభ తల్లి బంధువులు కే కవిత సోదరి జోగనపల్లి సంతోష్ కుమార్ కజిన్ విద్య హైదరాబాదులో బీఎస్సీ ఉస్మానియా ఎంఎస్సీ పూణే యునైటెడ్ స్టేట్స్ లో ఎంబీఏ భరోజ్ కాలేజ్ అల్మామీటర్ సైలెంట్ జార్జ్ గ్రామర్ స్కూల్ అబిడ్స్ హైదరాబాద్ ప్రస్తుతం తెలంగాణ విజ్ఞాన్ జూనియర్ కళాశాల వడ్లమూడి గుంటూర్ ఆంధ్ర ప్రదేశ్ నిజాం కళాశాల హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ పూనే విశ్వవిద్యాలయం పూణే మహారాష్ట్ర బరుజ్ కళాశాల న్యూయార్క్ నగరం యునైటెడ్ స్టేట్స్ ఆయన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి మరియు భారత రాష్ట్ర సమితి పూర్వపు తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకుడు కి చంద్రశేఖర రావు కుమారుడు ఆయనకే కవితకు సోదరులు కూడా రామారావు సిఎన్ఎన్ ఐబిఎన్ మరియు రిడ్స్ మ్యాగజైన్ ద్వారా 2017 సంవత్సరపు అత్యంత స్ఫూర్తిదాయక ఐకాన్ అవార్డు లభించింది ప్రారంభ జీవితం మరియు విద్య కే.టి.రామారావు 1976 జూలై 24 భారతదేశంలోని తెలంగాణ పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో జన్మించినాడు ఆయన తండ్రి కె చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీని స్థాపించిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రిగా ఉన్నారు ఆయన తల్లి కె శోభ గృహిణి ఆయన చెల్లెలు ఈ కవిత నిజామాబాద్ నియోజకవర్గం నుండి లోక్సభలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు అలాగే చాలామంది సాధారణంగా రామారావును కేటీఆర్ అని పిలుస్తారు ప్రజల వయసులో అతను హైదరాబాద్ వెళ్లి యూసుఫ్ గూడ లోని అమరావతి పబ్లిక్ స్కూల్లో చేరారు తర్వాత మెహిదీపట్నంలోని నలంద పబ్లిక్ స్కూల్ కు మారాడు అతను సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్లో తన పాఠశాల విద్యను పూర్తి చేశాడు ఇంకా అతను గుంటూరు జిల్లా వడ్లమూడి లోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ చదివాడు ఆయన హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క అనుబంధ కళాశాలైన నిజాం కళాశాల నుండి మైక్రో బయాలజీ కెమిస్ట్రీ మరియు బోటనీలో బీఎస్సీ పొట్ట పొందాడు ఆయన రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను కలిగి ఉన్నాడు పూలే విషయాలు నుండి బయోటెక్నాలజీ ఎమ్మెల్సీ మరియు న్యూయార్క్ నగర విశ్వవిద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ 1998 నుండి 1999 మధ్య రామారావు ఐటింది పునుడిగా తన వచ్చి ప్రారంభించి యునైటెడ్ స్టేట్స్ లోని న్యూయార్క్ మాడిషన్ అవెన్యూలో ఉన్న షిప్పింగ్ మరియు సముద్ర లాజిస్టిక్ సంస్థ లో ఇంటర్నిటీ చేశాడు 2001 నుండి 2006 కే టి ఆర్ తన ఉద్యోగాన్ని విడిచిపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన తండ్రి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు వ్యక్తిగత జీవితం కల్వకుంట్ల తారక రామారావు శైలిమనం జీవితాన్ని ప్రారంభించారు ఆయన స్వతంత్ర అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని ఓడించి 171 ఓట్ల స్వల్ప మెజార్టీతో ప్రత్యేక రాష్ట్రానికి మద్దతుగా కేటీఆర్ మరియు టిఆర్ఎస్ కు చెందిన మరో పదిమంది సభ్యులు శాసనసభకు రాజీనామా చేశారు జూలై 20 10 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తెలంగాణ ప్రాంతంలోని ఇతర పట్టణాలతో పాటు సిరిసిల్ల మరియు వేములవాడలో ఉన్న ఎన్నికలు నిర్వహించాలని భారతీయ అధికార సంఘాన్ని ఆదేశించింది రావు సిరిసిల్ల నుండి మళ్లీ పోటీ చేసి ఈసారి, 68,219, ఓట్ల తేడాతో కేకే మహేందర్ రెడ్డిని ప్రస్తుతం భారత రాజకీయ కాంగ్రెస్ ఐఎన్సి లో ఉన్నారు మళ్ళీ ఓడించారు కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితిని నియంత్రించడానికి పోలీసులు బలగాలని మోహరించిన తర్వాత అతను రైలుకు ఆందోళన చేపట్టాడు 2013 జనవరి 27న హైదరాబాద్లోని ఇంద్ర పార్క్ లో సమర దీక్ష నిరసనలు పాల్గొనడానికి ప్రయత్నించినప్పుడు రావు అరెస్ట్ అయ్యారు ఒక జాతీయ వార్త ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టాలని కేటీఆర్



డిమాండ్ చేశాడు హైదరాబాద్ నగరంకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిన పరిపాలనలోని ఈ విషయంలోనూ రాబోయే తెలంగాణ ప్రభుత్వం రాజీ పడదని కూడా ఆయన ప్రకటించారు భారత యూనియన్ లో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణకు జరిగిన మొదటి శాసనసభ ఎన్నికల్లో రావు సిరిసిల్ల నుండి టిఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఐ ఎన్ సి కి చెందిన కొండూరు రవీంద్ర పై పోటీ చేసి, 53,004, ఓట్ల తేడాతో వరుసగా మూడోసారి ఆస్థానాన్ని గెలుచుకున్నాడు 26 అసెంబ్లీలోని 119 స్థానాలకు గాను 66 స్థానాలను నిర్ణయాత్మకంగా గెలుచుకొని టిఆర్ఎస్ అతి పెద్ద మెజార్టీతో అధికార పార్టీగా అవతరించింది, 2 జూన్ 2014న కేటీఆర్ తెలంగాణ శాసనసభ సభ్యునిగా ఎమ్మెల్యే మరియు సమాచార సాంకేతిక మరియు పంచాయతీరాజ్ శాఖ క్యాబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు రాష్ట్రపతి మరియు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయనను తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించారు ఆయన 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కొండం కరుణ మహేందర్ రెడ్డి పై అదే స్థానాన్ని గెలుచుకున్నాడు 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రావు సిరిసిల్లలోని ఆర్డీవో కార్యాలయంలో అధికారికంగా తన నామినేషన్ సమర్పించాడు అతనికి మహేందర్ రెడ్డి పై మరోసారి, 29,845, ఓట్ల మెజారిటీతో వరుసగా 5వ సారి ఆస్థానాన్ని గెలుచుకున్నాడు అయితే అతని ఎన్నికలలో ఓడిపోయి భారత జాతీయ కాంగ్రెస్ చేతులు పాటిగా మారింది 2024 ఆగస్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శాసనసభ్యుల పట్ల చేసిన అగౌరవ వాక్యాలకు నిరసనగా మార్చల్స్ అతడిని మరియు ఇతర టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెలంగాణ శాసనసభ నుండి బయటకు పంపించారు తర్వాత వారి పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్లో వారిని విడుదల చేశారు అవార్డులు మరియు గుర్తింపులు సంవత్సరము స్ఫూర్తిదాయక ఐకాన్ రాజకీయాల కోసం న్యూస్ 18 ద్వారా 2015 స్కోచ్ ద్వారా 2017 సంవత్సరపు ఐటీ మంత్రి ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న కేటీఆర్ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు కర్ణాటక మనోహర్ మహేశ్వరం మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి


## కె.వి రంగారెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు కొండా వెంకట రంగారెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం కొండ వెంకట రంగారెడ్డి గారి జననము 12 డిసెంబర్ 1890 రోజున జన్మించినాడు మరియు మరణము 24 జులై 1970 ఒక భారతీయ రాజనీతిజ్ఞుడు మరియు కార్యకర్త ఆయన 1959 నుండి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ మొదటి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు ఆయనకు వ్యతిరేకంగా తెలంగాణ తిరుగుబాటులో పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు ఆయన పేరు పెట్టారు ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ఉప ముఖ్యమంత్రివర్యులు పదవీకాలం 1959 నుండి 1962 వరకు పదవిలో ఉన్నారు వ్యక్తిగత వివరాలు పుట్టింది కొండ వెంకట రంగారెడ్డి 12 డిసెంబర్ 1890 పెద్ద మంగళారం గ్రామం రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం మరణము 24 జూలై 1970 వయస్సు 79 సంవత్సరములు మరణ స్థలము హైదరాబాద్ రాజకీయ పార్టీ కాంగ్రెస్ జీవిత భాగస్వామి తుంగభద్రమ్మ సంతానం కొండ మాధవరెడ్డి బంధువులు కొండా లక్ష్మారెడ్డి మరియు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మనవడు రాజకీయ జీవితం హైదరాబాద్ రాష్ట్రాన్ని స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయాలని ఆలోచన వ్యతిరేకించిన రజాకాలతో పోరాడినందుకు తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు అతని పేరు పెట్టారు ఆయన 1959లో నీలం సంజీవరెడ్డి ప్రభుత్వంలో రెవెన్యూ మంత్రిగా పనిచేశాడు 1961లో దామోదరం సంజీవయ్య ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు ఆయన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు మరియు సిద్ది అంబర్ బజార్లో గులాం గిరికి జిందగీ సే మౌత్ అచ్చి హై అని నినాదం గులాం జీవితానికి మృత్యువు అనే మాటలతో ముగించిన ఆయన సూటి ప్రసంగానికి ప్రసిద్ధి చెందాడు విద్యావేత్త కేవీ రంగారెడ్డి ఏవి కళాశాల అనే విద్యాసంస్థలను కూడా స్థాపించారు మహిళలు మరియు బాలికలకు సహాయం చేయాలని లక్ష్యాన్ని సాధించడానికి 1952లో సంఘం లక్ష్యంపై స్థాపించిన ఇంద్రసేవా సదన్ సొసైటీలో ఆయన సభ్యుడుగా ఉన్నారు ఆ ట్రస్టుకు చెందిన బాల బాలికల కళాశాలకు ఆయన గౌరవార్థం కేవీ రంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల అని పేరు పెట్టారు ఆయన కె.వి రంగారెడ్డి మహిళా హాస్టల్లు కూడా ప్రారంభించాడు వ్యక్తిగత జీవితం కె.వి రంగారెడ్డి తుంగభద్రం ను వివాహం చేసుకున్నాడు కేవీ రంగారెడ్డి మరియు తుంగభద్రములకు ఎనిమిది మంది అబ్బాయిలు మరియు నలుగురు మంది అమ్మాయిలు మొత్తం 11 మంది పిల్లలు అతని కుమారులలో ఒకరైన కొండా మాధవరెడ్డి హైదరాబాద్ హైకోర్టు మరియు బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాడు అతని మనవళ్లలో ఒకరైన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక భారతీయ రాజకీయ నాయకుడు మరియు తెలంగాణలోని చేవెళ్ల లోక్సభ నియోజకవర్గ నుండి పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు మర్రి చెన్నారెడ్డి హైదరాబాద్ సమీపంలోని పెద్ద మంగళారం అనే గ్రామంలో కేవీ రంగారెడ్డి సోదరి బుచ్చమ్మకు జన్మించినాడు ఆయన సోదరుడు కొండా నారాయణరెడ్డి కుమార్తె ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మర్రి చంద్రారెడ్డి తో వివాహం జరిగింది. ఈరోజు కేవీ రంగారెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి




## అంకం రాహుల్ కేసులో నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి --

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ వినతి



**హైదరాబాద్, జూలై 24:** అంకం రాహుల్ అనుమానాస్పద మృతికి సంబంధించిన పలు కీలక అంశాలు, కేసు పూర్వాపరాలు మరియు ఇప్పటివరకు జరిగిన పరిణామాలను బీసీ రాజ్యాధికార సమితి ప్రతినిధులు నేడు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ నేతృత్వంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ గారిని కలిసి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా దాసు సురేష్ మాట్లాడుతూ, అంకం రాహుల్ మృతికి కారణమైన అసలు నిందితులను ఎలాంటి జాప్యం లేకుండా గుర్తించి చట్టప్రకారం అత్యంత కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కేసులో సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో పెరుగుతున్న ర్యాగింగ్, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వ్యసనాలు విద్యార్థుల్లో నేరప్రవృత్తిని పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలల యాజమాన్యాలు ఇటువంటి దురాచారాలపై కఠిన నియంత్రణ చర్యలు చేపట్టి, విద్యార్థులకు సురక్షితమైన మరియు విలువలతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. మారుతున్న యువత జీవనశైలిని సన్మార్గంలో నడిపించేందుకు సామాజిక బాధ్యత కలిగిన స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో కళాశాలల్లో వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, మాదకద్రవ్యాల నివారణ, చట్ట అవగాహన వంటి అంశాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా ప్రభుత్వ యంత్రాంగం మరియు విద్యాసంస్థలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని దాసు సురేష్ కోరారు. ఈ సందర్భంగా గడిచిన 50 రోజులుగా అంకం రాహుల్ తల్లిదండ్రులకు అన్ని విధాలుగా అండగా నిలిచి, న్యాయపోరాటంలో తోడ్పాటునందిస్తూ మానవతా దృక్పథంతో సేవలందించిన బీసీ రాజ్యాధికార సమితి ప్రతినిధులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి సీఈవో పోశాల సరస్వతి, సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇన్‌చార్జ్ మంద వెంకటస్వామి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మంద ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# ఉడిపి రామచంద్రరావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు ఉడిపి రామచంద్రరావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఉడిపి రామచందర్రావు గారి జననము 10 మార్చ్ 1932 మరియు మరణం 24 జులై 2017 ఒక భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త మరియు ఇస్రో మాజీ చైర్మన్ ఆయన అహ్మదాబాద్ లోని ఫిజికల్ మరియు బెంగళూరులోని నెహ్రూ ప్లానెటేరియం యొక్క గవర్నర్ కౌన్సిల్ చైర్మన్ గా మరియు తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఐఐ ఎస్ టి ఛాన్సర్గా పనిచేశారు ఆయనను భారత దేశ ఉపగ్రహ మానవుడు అని పిలుస్తారు ఆయన 1975లో భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహ ప్రయోగం ఆర్యభట్టకు మార్గదర్శకత్వం వహించారు ఇస్రో నాల్గవ చైర్మన్ పదవీకాలం 1984 నుండి 1994 వరకు పదవిలో ఉన్నారు వ్యక్తిగత వివరాలు పుట్టింది, 10 మార్చ్ 1932 ఆడమరు దక్షిణ కే నారా జిల్లా మద్రాస్ రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం పడమర ఉడిపి జిల్లా కర్ణాటక రాష్ట్రం భారతదేశంలో ఉన్నది వీరి మరణము 24 జులై 2017 వయస్సు 85 సంవత్సరములు బెంగళూరు కర్ణాటక రాష్ట్రం భారతదేశం జీవిత భాగస్వామి యశోద రావు ఆల్మామీటర్, మద్రాస్ విశ్వవిద్యాలయం బీఎస్సీ, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఎంఎస్సీ, గుజరాత్ విశ్వవిద్యాలయం పీహెచ్డీ, ప్రసిద్ధి చెందింది భారత అంతరిక్ష కార్యక్రమం, అవార్డులు శాంతి స్వరూప్ భట్నాగర్ మెమోరియల్ అవార్డు 1975, కర్ణాటక రాజోత్సవ అవార్డు 1975, యు.ఎస్.ఎస్.ఆర్, అకాడమీ ఆఫ్ సైన్సెస్ వారి మెడికల్ ఆఫ్ ఆనర్స్ 1975, పద్మభూషణ్ 1976 సైన్స్ అండ్ టెక్నాలజీ గుజర్ మాల్మాడి అవార్డు 1999, థియేటర్ వాన్ కార్మెన్ అవార్డు 2005, పద్మ విభూషణ్ 2017, శాస్త్రీయ వృత్తి క్షేత్రాలు అంతరిక్ష శాస్త్రం మరియు ఉపగ్రహ సాంకేతికత, సంస్థలు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, భౌతిక పరిశోధన ప్రయోగశాల, జవహర్లాల్ నెహ్రూ ప్లానిటేరియన్ బెంగళూరు, డాక్టర్ రూరల్ సలహాదారు విక్రమ్ సారాభాయ్, రావుకు 1976లో భారత ప్రభుత్వం పద్మభూషణ్, 2017లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రధానం చేసింది సొసైటీ ఆఫ్ శాటిలైట్ ప్రొఫెషనల్ ఇంటర్నేషనల్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో, 19 మార్చ్ 2013 న వాషింగ్టన్ లోని శాటిలైట్ హాల్ ఆఫ్ ఫేమ్ లో ఆయనను చేర్చారు దీనితో ఈ ఘనత సాధించిన మొదటి భారతీయుడు ఆయనే అయ్యాడు 15 మే 2016 రోజున ఆయనను అంతర్జాతీయ వ్యోమగాముల సమాఖ్య , ఐ ఏ ఎఫ్, లో కూడా చేర్చాల్సి ఉంది ఈ ఘనతను సాధించిన మొదటి భారతీయుడు కూడా ఆయనే బాల్యం యు ఆర్ రావు కర్ణాటక రాష్ట్రంలోని ఆడవారిలో మధ్య బ్రాహ్మణ హిందూ కుటుంబంలో జన్మించినాడు అతని తల్లితండ్రులు లక్ష్మీనారాయణ ఆశ్చర్య మరియు కృష్ణవేణి అమ్మ అతడు అడమరులు ప్రాథమిక విద్యను అభ్యసించాడు అతను ఉడిపి లోని క్రిస్టియన్ ఉన్నత పాఠశాల నుండి తన మాధ్యమిక విద్యను పూర్తి చేశాడు అతను ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఉంది అక్కడి నుండి బిఎస్సి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఎం ఎస్ సి మరియు విక్రమ్ సారాభాయ్ మార్గదర్శకత్వంలో అహ్మదాబాద్ లోని ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ లో పీహెచ్డీ పూర్తి చేశాడు విద్య, పీహెచ్డీ గుజరాత్ విశ్వవిద్యాలయం 1960, ఎమ్మెస్సీ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం 1954, బీఎస్సీ మద్రాస్ విశ్వవిద్యాలయం 1952, మసాచు సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎం ఐ టి లో పోస్ట్ డాక్రోల్ అసోసియేట్ మరియు డల్లాస్ లోని టెక్సాన్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసిన తర్వాత అక్కడ అతను అనేక పయనీ మరియు ఎక్స్ప్లోరర్స్ అంతరిక్ష నౌకలపై ప్రధాన ప్రయోక్తగా పరిశోధనలు నిర్వహించాడు రావు గారు 1966లో అహ్మదాబాద్ లోని ఫిజికల్ రీసెర్చ్ లేబరాటరీ లో ప్రొఫెసర్గా భారతదేశానికి తిరిగి వచ్చారు గౌరవాలు ప్రజా రాష్ట్రపతి మరియు విశిష్ట శాస్త్రవేత్త అయిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారికి ప్రొఫెసర్ యు ఆర్ రావు గారితో

ఉడుపి రామచంద్ర రావు



ఇస్రో 4వ చైర్మన్

ప్రభావవంతమైన అనుబంధం ఉండేది డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు రాష్ట్రపతిగా ఉన్నప్పుడు సమస్త కు ప్రొఫెసర్ రావు గారు చేసిన విశేష సేవలకు గాను ఇస్రో మరియు ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎ, ఎస్, ఐ, సంయుక్తంగా ఏర్పాటుచేసిన జీవిత సాఫల్య పురస్కారాన్ని ఆయనకు ప్రధానం చేశారు ఈరోజు వీరి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యుఐ, బీసీ జనసేన విద్యార్థి విభాగం



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 24** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యుడు ఆకాష్ నాయక్ , ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్,ఎన్ ఎస్ యు ఐ , బిలాల్ , బీసీ జనసేన విద్యార్థి విభాగం అఖిల్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించడం విద్యార్థుల ఆందోళనకు లభించిన మద్దతుకు నిదర్శనమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని విమర్శించారు.విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్,శివ రాంచరణ్, రోహిత్ సృజన్ ,వంశీ , రహన్ ,ప్రవీణ్ వికాస్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన్ హర్షిత్, గణేష్, పవన్, సాయి చవాన్, మరియు విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## జంతర్ మంతర్‌లో అంటువ్యాధుల ముప్పు

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జులై 20న జరిగిన ఘర్షణల్లో పాల్గొన్న వారిని గుర్తించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఆ హింసాకాండ ముందస్తు ప్రణాళికతో జరిగిందా లేక ఆకస్మికంగా చెలరేగిందా అని నిర్ధారించడానికి దిల్లీ పోలీసులు వేలాది వీడియోలు, సోషల్ మీడియా ప్రసారాలు, మొబైల్ ఫోన్ రికార్డులను పరిశీలిస్తున్నారని శుక్రవారం వర్గాలు తెలిపాయి. పోలీసు సిబ్బందిపై దాడి చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించడానికి మొబైల్ ఫోన్ రికార్డింగ్‌లు, సీసీటీవీ ఫుటేజ్, లైవ్‌స్ట్రీమ్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌ను విశ్లేషిస్తున్నారని వర్గాలు పేర్కొన్నాయి. అలాగే, నిరసనల సమయంలో సోషల్ మీడియాలో లైవ్‌లోకి వెళ్లిన వ్యక్తులను కూడా దర్యాప్తు అధికారులు గుర్తిస్తున్నారని ఓ అధికారి తెలిపారు. ఆ ప్రసారాల ద్వారా హింసలో పాల్గొన్న వ్యక్తుల ఉనికిని కనిపెట్టవచ్చని భావిస్తున్నారు. పోలీసు బారికేడ్లను ఛేదించడానికి ప్రయత్నించే ముందు నిరసనకారులు సమన్వయం చేసుకున్నారా లేదా అని నిర్ధారించడానికి, దర్యాప్తు అధికారులు పలువురు అనుమానితుల కాల్ రికార్డ్స్, మొబైల్ టవర్ లొకేషన్లు, కమ్యూనికేషన్ విశ్లేషిస్తున్నారు. ఘర్షణలకు ముందు, తర్వాత సమయంలో అనుమానితుల కదలికలను పోలీసులు గుర్తించనున్నారు. హింసాకాండ జరిగిన సమయంలో పలు ప్రదేశాల్లో ఉన్న మొబైల్ నంబర్లను గుర్తించడానికి, పార్లమెంట్ స్ట్రీట్, జంతర్ మంతర్ దాని పరిసర ప్రాంతాల నుంచి టవర్ డంప్ విశ్లేషణ కూడా జరుగుతున్నట్లు వర్గాలు తెలిపాయి.

## ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన( హెచ్ వై డి) , ధర్నా-- - నిరసన కార్యక్రమం గౌరవ అతిథి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కె టి ఆర్ గారు.



**మహాను న్యూస్ జూలై 24 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ని తీవ్రంగా ఖండిస్తూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు హెచ్ వై డి లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నా--- నిరసన కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత కండనీయమైనది. విద్యార్థుల గొంతును అణచివేయాలని చూసే చర్యలను బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్యకర్తలు, నాయకులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో?

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. "రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, శాంతియుత నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం, మంత్రి రాజీనామా విషయంలో మాత్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరినట్లు కాక్రోచ్ జనతా పార్టీ తెలిపింది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తే లేదని సీజేపీ నేతలు అశుతోష్ రాంకా, అభిజీత్ దీప్కే తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని బదిలీ చేసి, కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించింది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర విద్యా సంబంధిత అంశాలపై సోషల్ మీడియాలో చురుకుగా వ్యవహరిస్తూనే, పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను షేర్ చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందించాలి








రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కొలతలు, మాస్టర్ టైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగును రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారుల సమన్వయంతో పని చేయాలని ప్రతి మండలంలో పాఠశాలల వారీగా యూనిఫాం తయారీ పనులకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని అన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని అన్నారు. యూనిఫాం తయారీలో లినాణ్యత (ఙఖుశ్రీ్‌ఱ)లితో పాటు లక్ష్య సాధన (ఙఖుత్‌ఱ) కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. వస్త్రాల స్వీకరణ, బల్క్ కటింగ్, విద్యార్థుల కొలతల ప్రకారం వ్యక్తిగత కటింగ్, కుట్టింపు, పరిశీలన, పాఠశాలలకు అప్పగింత వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం బలోపేతం చేసి, ఎంఈఓలు, ఏపీఎంలు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు (ఎస్ఎంసీలు) కలిసి పని చేయాలని ఆదేశించారు. ప్రతి దశలో బాధ్యతలు ఎవరు నిర్వర్తించాలనే విషయాన్ని ముందుగానే నిర్ణయించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు, సంబంధిత సిబ్బందితో సమన్వయం కొనసాగిస్తూ పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు. నిర్ణయించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, పిడి మెప్మా వెంకట నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత ఆర్.సి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది

## తానూరు లో ఆషాడమాసం ఉత్సవాలు ప్రారంభం





**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, జులై 24** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు లో ఆషాడమాసం సందర్భంగా ఆశాడమాస ఉత్సవాలు ఈ రోజు నుండి ప్రారంభం అయ్యాయి. ఈ రోజు శ్రీ విట్టళేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సచన్ పాటకు ( పండితులు ) గారు. శ్రీ విట్టళేశ్వర ఆలయం నుండి మొదట గరుడ వాహనం దప్పు వాయిద్యాలతో,శోభయాత్ర గా బయలు దేరింది. గరుడ వాహనం కు తానూరు గ్రామస్తులు హరతులు పట్టారు.గరుడ వాహన సేవలో శ్రీ విట్టళేశ్వర ఆలయ కమిటీ సభ్యులు,తానూరు గ్రామస్థులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551